# పాఠం 4: పరివర్తన - దమస్కు మార్గం

**పాఠ్య సారాంశం:**
క్రీస్తు అనుచరులను హింసించి గాయపరచిన సౌలు అనే వ్యక్తి, దమస్కుకు వెళ్లే దారిలో యేసును కలుసుకొని మారుమనస్సు పొందాడు. సౌలు తన మార్గములను మార్చుకొని ఇతరులకు యేసును గూర్చి ప్రకటించాడు.

**ముఖ్య అంశము:**
యేసు నన్ను ఒక నూతనమైన వ్యక్తిగా చేస్తాడు.

**పాఠ్య లక్ష్యములు:**
* యేసును ఎదుర్కొన్న తరువాత సౌలు ఒక నూతనమైన వ్యక్తిగా ఎలా మారాడో పిల్లలు వింటారు.
* యేసును అనుసరించుట మన హృదయాలను మనస్సులను ఎలా మార్చుతుందో పిల్లలు గుర్తిస్తారు.

**బైబిలు భాగము:**
అపొస్తలుల కార్యములు 9:1–19

**ముఖ్య వచనము:**
కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను. 2 కొరింథీ. 5:17

**అవసరమైన వస్తువులు:**
* బైబిలు
* సూపర్‌బుక్ ఎపిసోడ్ #112
* 2 తెల్లటి–షర్ట్స్, వస్త్రములు, లేక షర్టు ఆకారములో ఉన్న పెద్ద పేపర్ ముక్కలు
* సాస్, జ్యూస్, లేక మరక పడే మరి ఏదైనా
* నీరు
* టూత్ బ్రష్
* 2 మడత కుర్చీలు
* 2 కార్డుబోర్డ్ షర్టు ఆకారములు (టి–షర్ట్స్ ను లాగుటకు)

***గమనిక: పైన ఇవ్వబడినవి అభ్యాసిక పాఠమునకు కావలసిన సూచిత అవసరతలు. రెండు షర్ట్స్ కలిగియుండుట ఇక్కడ ఉద్దేశము: ఒకటి మరక పడినది మరొకటి శుభ్రమైనది.***



## ఆరంభం *(సుమారుగా 5 నిమిషాలు)*

ఈ రోజు మిమ్మును చూడటం చాలా సంతోషం. ఇక్కడికి మీరు మొదటి సారి వచ్చినట్లయితే, మీకు స్వాగతం. గత పాఠంలో ఇక్కడ ఉన్నవారు, మనము ఏమి నేర్చుకున్నామో చెప్పగలరా?

*పిల్లలు చెప్పు కొన్ని జవాబులను విని ముందుకు కొనసాగండి.*

మంచిది. అవును, మన పాప క్షమాపణ కొరకు యేసు సిలువ మీద మరణించి తిరిగి లేచాడని మనము నేర్చుకున్నాము. ఆయన మరణ పునరుత్థానములు మన పాపము నుండి విడిపించి, దేవునితో అనుబంధములోనికి నడిపించి, యేసుతోను దేవునితోను గడపవలసిన నిత్య జీవమును గూర్చిన నిరీక్షణను మనకు అందిస్తాయి. యేసు మనలను ఎంతగానో ప్రేమిస్తున్నాడు!

ఈ రోజు, సౌలు అను వ్యక్తిని గూర్చి మనము నేర్చుకుందాము. సౌలు యేసును కలుసుకొనుటకు ముందు మంచివాడు కాదు. యేసును వెంబడించినవారిని సౌలు హింసించేవాడు. యేసు అనుచరులను పట్టుకొని జైలులో పెట్టుటకు అతడు యాజకుల నుండి అనుమతి కూడా పొందాడు. అయితే యేసును కలిసిన తరువాత, సౌలు అంతరంగములో నూతనమైన వ్యక్తిగా మారిపోయాడు! మనము యేసును వెంబడించినప్పుడు, ఆయన మనలను అలాగే చేస్తాడు. యేసు మనలను కూడా నూతనమైన వ్యక్తులుగా చేస్తాడు!

అయితే కొనసాగుటకు ముందు, మన ముఖ్య అంశమును నేర్చుకుందాము.

## ముఖ్య అంశము

కదలికలతో ముఖ్య అంశమును పరీక్షించుచుండగా నన్ను వెంబడించండి:

**యేసు** *(మీ చేతులను ఆకాశము వైపుకు ఎత్తండి.)*
**నన్ను** *(మీ చేతులను దగ్గరకు తెచ్చి ఛాతి మీద ఉంచండి.)*
**నూతనమైన** *(మీ చేతులతో ముఖమును మూసుకోండి.)*
**వ్యక్తిగా చేస్తాడు.** *(మీ చేతులను ముఖము మీద నుండి తొలగించి చిరునవ్వు నవ్వండి.)*
ముఖ్య అంశమును రెండుసార్లు పునరావృత్తం చేయండి. తరువాత ముందుకు సాగండి.

ఈ రోజు, మన సూపర్‌బుక్ ఎపిసోడ్ లో, క్రిస్, జాయ్, మరియు గిజ్మోలు సౌలు అనే వ్యక్తిని కలవబోతున్నారు. సౌలు మంచివాడు కాదని మీరు చూడబోతున్నారు. అయితే సౌలు యేసును కలుసుకొనుట ఆయనను పూర్తిగా మార్చివేసింది.

ఈ ఎపిసోడ్ కొరకు, యేసును కలసిన తరువాత సౌలు జీవితము ఎలా మారిపోయిందో మీరు చూడాలని కోరుచున్నాను.

## సూపర్‌బుక్ ఎపిసోడ్ #112ను చూపించండి *(సుమారుగా 30 నిమిషాలు)*

సౌలు ఒక దుష్టుడు. అతడు యేసును వెంబడించినవారిని పట్టుకొని జైలులో పెట్టేవాడు. అయితే, దమస్కు మార్గములో యేసును ఎదుర్కొన్న తరువాత, సౌలు యొక్క హృదయము, మనస్సు మారిపోయాయి. సౌలు ఒక నూతన వ్యక్తి అయ్యాడు. యేసు ఇచ్చిన క్షమాపణ సౌలును మార్చివేసింది.

## చర్చ & ముఖ్య వచనము *(సుమారుగా 10 నిమిషాలు)*

నేను మిమ్మును కొన్ని ప్రశ్నలు అడుగుతాను, మరియు ఒక స్నేహితునితో మీ జవాబులు పంచుకోండి.

**ప్రశ్న #1:** యేసును కలిసిన తరువాత సౌలు ఎలా మారిపోయాడు?
**సాధ్యమైన జవాబులు:** అతడు యేసు అనుచరులను ఇబ్బంది పెట్టుట మానివేసాడు. యేసును గూర్చిన శుభవార్తను ఇతరులకు చెప్పాడు.

మంచిది. ఇప్పుడు మరొక ప్రశ్న అడుగుతాను. మీ ప్రక్కన ఉన్నవారితో దీనిని గూర్చి కొద్ది సేపు చర్చించండి.

**ప్రశ్న #2:** ఈ కథ యేసును గూర్చి మీకేమి నేర్పిస్తుంది?
**సాధ్యమైన జవాబులు:** యేసు ఇచ్చు క్షమాపణ ప్రజలను మారుస్తుంది. మనము యేసును కలిసినప్పుడు, మనలను ఆయన నూతన సృష్టిగా చేస్తాడు. సువార్త యొక్క శుభ వర్తమానమును తెలియపరచుటకు యేసు సౌలు వంటి వారిని కూడా ఉపయోగించుకుంటాడు.

మీ సంభాషణలను మీలో ఎవరైనా పంచుకోవాలనుకుంటున్నారా? *(కొన్ని జవాబులను విని వాటికి స్పందించండి.)* కొనసాగుటకు ముందు, మన ముఖ్య అంశమును మరొకసారి చూద్దాము.
ముఖ్య అంశమును కదలికలతో పునరావృత్తము చేయండి.

మనము యేసును వెంబడించుటకు నిర్ణయించుకున్నప్పుడు, మన జీవితాలలో ఏదో ఒకటి జరుగుతుంది. మనము నూతన సృష్టిగా మార్చబడతాము. దానిని మీరు బైబిలులోని క్రొత్త నిబంధన పుస్తకమైన 2 కొరింథీ. 5వ అధ్యాయము, 17వ వచనములో చదవవచ్చు:
*(మీ బైబిలును తెరచి ముఖ్య వచనమును పంచుటకు సిద్ధపడండి.)*

**కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను.**

ముఖ్య వచనమును పిల్లలు కొన్నిసార్లు వల్లించిన తరువాత ముందుకు కొనసాగండి.

## అభ్యాసిక పాఠము & ముగింపు *(సుమారుగా 15 నిమిషాలు)*

ఈ మాటలను ఎవరు వ్రాసారో మీకు తెలుసా? మన కథలోని ముఖ్య పాత్రయైన సౌలు. సౌలు యేసుకు అనుచరుడైనప్పుడు, అతడు మునుపు చేసిన క్రియలు క్షమించబడినవని నమ్మాడు. అతడు క్షమించబడ్డాడు కాబట్టి, యేసులో నూతన సృష్టి అయ్యాడు! తరువాత అతడు తన పేరును పౌలు అని మార్చుకొని క్రొత్త నిబంధనలోని ఎక్కువ భాగమును వ్రాశాడు.

యేసును వెంబడించినప్పుడు, మన శారీరక రూపము మారదు. మన ముఖములు మారవు. మన శరీరములు మారవు. మన అంతరంగము, మన హృదయాలు మరియు మనస్సులు మారతాయి! దీని అర్థమును మీకు చెబుతాను:

*మీ దగ్గర ఉన్న షర్ట్స్ మరియు ఇతర వస్తువుల యొద్దకు వెళ్లండి.*

యేసును వెంబడించుటకు ముందు, మనలో పాపం ఉండేది. పాపము అంటే దేవునికి ఇష్టంలేని పనులు చెయ్యడం. మీలో ఎవరైనా కొన్ని పాపములను చెప్పగలరా?
*పిల్లలు పాపములను చెప్పుచుండగా, కొన్ని రంగులను షర్టు మీద చిమ్మండి. షర్టు అంతా నిండిపోయే వరకు దాని మీద రంగులు పొయ్యండి.*

చాలా సార్లు, పాపము ఎంతో సరదాగా అనిపిస్తుంది. అయితే చివరికి, మీరు చూస్తున్నట్లు, పాపం ఎంతో గందరగోళమును విడిచిపెడుతుంది. పాపము మన హృదయాలలో ఇలాంటి పనినే చేస్తుంది.
*నీటిని చిలకరించగల ఒక బాటిల్ ను తీసుకొని ఒక టూత్ బ్రష్ తో దానిని శుభ్రం చేయుటకు ప్రయత్నించండి.*
కొన్ని సార్లు మన పాప మరకలను శుభ్రపరచుకొనుటకు ప్రయత్నిస్తాము. కాని మనము ఎంత ప్రయత్నించినా, ఆ పాపమును శుద్ధి చేయలేము.

మనము పాపులమని ఒప్పుకొని యేసును అనుసరించినప్పుడు, మనలను క్షమించి మన ప్రభువుగాను రక్షకునిగాను ఉండమని యేసును అడిగినప్పుడు, మనము క్రీస్తులో నూతన సృష్టిగా చేయబడతాము.
*క్రొత్త షర్టును బయటకు లాగండి.*

ఈ నూతన జీవితము యేసు మరియు ఆయన క్షమాపణ మీద ఆధారపడి ఉంటుంది.

యేసులో మనము పొందు క్షమాపణ పరిపూర్ణమైనది — ఈ క్రొత్త షర్టు వలె. అంటే దీని అర్థము ఇక మనము శోధింపబడము లేక పాపము చేయమని కాదు. దీని అర్థము, ఏది ఏమైనా — దేవుడు మనలను చూసినప్పుడు — క్రీస్తులో మనము కలిగియున్న నూతన జీవితమునే చూస్తాడు.

యేసును వెంబడించుటను గూర్చి మరి ఎక్కువగా మీరు తెలుసుకొనగోరితే, క్లాసు తరువాత నాతో మాట్లాడండి.

ఇప్పుడు, ప్రార్థన చేసుకుందాం. ప్రార్థన అంటే దేవునితో మాట్లాడుట. కొన్ని నిమిషాలు మౌనంగా ప్రార్థన చేయండి, తరువాత అందరి కొరకు నేను ప్రార్థిస్తాను. మీరు ప్రార్థించుచుండగా, ఆయన ఇచ్చిన క్షమాపణ కొరకు మరియు నూతన జీవితము కొరకు యేసుకు వందనములు తెలుపండి.
*పిల్లలను కొద్ది సేపు మౌనంగా ప్రార్థన చేయనియ్యండి; తరువాత పిల్లల కొరకు ప్రార్థించండి.*

యేసు, నీ ప్రేమ మరియు క్షమాపణ కొరకు వందనాలు. నీలో మాకు నూతన జీవితమును ఇచ్చినందుకు వందనాలు. నీలో ఎదిగి నూతన సృష్టిగా మార్చబడుటకు మాకు సహాయం చేయుము. ఆమెన్.

ఈ రోజుకు మన వద్ద ఉన్న సమయము ఇంతే. మాతో సమయము గడిపినందుకు ధన్యవాదాలు. మనము వెళ్లుటకు ముందు, ముఖ్య అంశమును మరొకసారి చెబుదాము.

*ముఖ్య అంశమును కదలికలతో పునరావృత్తము చేయండి.*

*పిల్లలను ఇంటికి పంపివేయండి.*

ముగింపు